




Principal
Govt. Degree College
THORRUR. Dt. Mahabubabad




Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad




Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

# ఓటు..వజ్రాయుధం..!


## ఉత్సాహంగా నమోదు కార్యక్రమం

**ఈనాడు ప్రత్యేకం**

రాజ్యాంగం.. ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించింది. నేతలను ఎన్నుకొనేందుకు పౌరుల చేతికి వజ్రాయుధాన్నిచ్చింది.. ఉత్తములను ఎంచుకొని చట్టసభలకు పంపమని కోరింది... సుపరిపాలన అందేలా మీ నిర్ణయం ఉండాలని ఆకాంక్షించింది.. హక్కు వినియోగించుకొని దేశ భవితను తీర్చిదిద్దమంది.. కాని కొందరు ఓటు హక్కు పొందడంలో కొందరు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. **నేడు రాజ్యాంగ దినోత్సవం** పురస్కరించుకొని 'ఈనాడు-ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాబాద్, తొర్రూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించింది. దీనికి విద్యార్థులకు తరలివచ్చారు. ఓటు పొందడం, వినియోగించడంపై అవగాహన పొందారు.



**వివరిస్తున్న ప్రిన్సిపల్ రెడ్డి**



**దరఖాస్తులను చూపుతూ..**

## పౌరులకు వరం

**తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే:** రాజ్యాంగం పౌరులకు కల్పించిన వరం ఓటు హక్కని, ఓటు అనే వజ్రాయుధంతో ఓటర్లు ప్రజలకు సేవచేసే నాయకులను ఎన్నుకోవాలని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బానోతురెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన సదస్సు, ఓటుహక్కు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు సేవచేసే నాయకులకు ఓటువేసి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. దేశభవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజేందర్‌రెడ్డి, సత్యం, స్వర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

Principal
Govt. Degree College
THORRUR. Dt. Mahabubabad

OFF ON

# చరిత్రలో భాగస్వాములు కావాలి

తొర్రూరు, డిసెంబరు 2: విద్యార్థులు తెలంగాణ చరిత్ర పునర్‌నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాకమిషనర్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మన ఊరు మన చరిత్ర అను అంశంపై మానుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రత్నమాల హాజరై మాట్లాడారు. ప్రతీ ఒక్క విద్యార్థి ఈ కార్య క్రమంలో భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. రెడ్డి, రోహిణి, వెంకటరమణ, సునీత, విజయ్, వెంకన్న, సోమేశ్వర్, అశోక్ రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

# తెలంగాణ చరిత్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

- ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి
- 'మన ఊరు-మన చరిత్ర'పై అవగాహన సదస్సు

తొర్రూరు, డిసెంబర్ 2 : విద్యార్థులు తెలంగాణ చరిత్ర పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం, కళాశాల విద్యా కమిషనర్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మన ఊరు-మన చరిత్ర' ప్రతిష్టాత్మక కార్యక్రమం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి గ్రామాలకు చెందిన చరిత్ర, సాంఘిక, ఆర్థిక, సామాజిక అంశాలను అధ్యయనం చేసి పుస్తక రూపంలోకి తీసుకురావాలన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రత్నమాల, మన ఊరు-మన చరిత్ర కన్వీనర్ వై రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రోహిణి, ఎక్యూసీ కో ఆర్డినేటర్ ఏ వెంకటరమణ, అధ్యాపకులు సునీత, జీ విజయ్, వెంకన్న, రాధిక, కృష్ణవేణి, రజిత, సోమేశ్వర్, సత్యనారాయణ, ఏ శ్రీనివాస్, వీరేందర్, నగేబాబు, రామన్న, చంద్రమౌళి పాల్గొన్నారు.

Principal
Govt. Degree College
THORRUR. Dt. Mahabubabad

# పల్లెల చరిత్రకు అక్షర రూపం

**మరిపెడ, న్యూస్‌టుడే:** 'మన ఊరికి చరిత్రలో కొన్ని పేజీలుండాలి' నినాదంతో కళాశాల విద్యాశాఖ, తెలంగాణ సాహిత్య అకాడమి సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్ రత్నమాల అన్నారు. శుక్రవారం మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రచయితలు, పరిశోధకులకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల చరిత్రను రాయడం సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో తెలంగాణ సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో రాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్ట్స్, కామర్స్‌తో పాటు ఇతర విభాగాల్లో డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థుల సేవలను వినియోగించుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కోఆర్డినేటర్లను నియమించారని చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలోని కళాశాలల విద్యార్థులు భాగస్వాములై చరిత్ర రాసేందుకు సిద్ధం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రేమలత మాట్లాడుతూ గ్రామాల చరిత్రను నిక్షిప్తం చేయడం ద్వారా పలు ప్రయోజనాలుటాయని, భావితరాలకు చరిత్రను అందించే వీలు కలుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**తొర్రూరు టౌన్:** ప్రతి విద్యార్థి చరిత్రపై అవగాహన పెంచుకోవాలని మన ఊరు - మన చరిత్ర కార్యక్రమ జిల్లా సమన్వయకర్త రమరత్నమాల తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ బానోతు రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు రోహిణి, వెంకటరమణ, సునిత, రమేష్, విజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

Principal
Govt. Degree College
THORRUR. Dt. Mahabubabad

# 23న జాబ్ మేళా

తొర్రూరు, డిసెంబరు 19: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా ఈనెల 23న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి. రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న కళాశాల ఆవరణలో హెటిరో డ్రగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాలలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, డిగ్రీలో కెమిస్ట్రీ పాసైన చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 23న ఉదయం 10గంటలకు కళాశాల ఆవరణకు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని, మరిన్ని వివరాలకు ఫోన్: 9346789719, 9948029626 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

- **33% నుంచి 50 శాతానికి పెంచుతూ జీవో జారీ**
- **కాలేజీల్లో 15 ఏండ్లు పనిచేస్తే ప్రొఫెసర్**
- **కొత్త సర్వీస్ రూల్స్ అమలు**
- **హర్షం వ్యక్తం చేసిన టీజీసీటీఏ**

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : కళాశాల విద్యలో ప్రభుత్వం కీలక సంస్కరణలు తెచ్చింది. డిగ్రీ కాలేజీల్లో 15 ఏండ్లు పనిచేసిన లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను ప్రొఫెసర్‌లుగా పరిగణిస్తూ కొత్త సర్వీస్ రూల్స్‌ను అమలు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సోమవారం జీవో–6ను జారీ చేశారు. అదేవిధంగా, డిగ్రీ కాలేజీల్లోని ప్రొఫెసర్లు ఏదైనా వర్సిటీలో నోటిఫికేషన్ ద్వారా నియామకమయ్యేలా వీలు కల్పిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఈ మేరకు డిగ్రీ లెక్చరర్ / అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోటాను 33 శాతం నుంచి 50 శాతానికి పెంచారు.

ఫికేషన్ ద్వారా నింపేవారు. కానీ, అర్హులైన జూనియర్ లెక్చరర్లు లేకపోవడం, ఉన్న వారు ముందుకురాకపోవడంతో 70 శాతం పోస్టులు భర్తీ కావడం లేదు. ఈ నేపథ్యంలోనే డీఆర్ కోటాను 33 శాతం నుంచి 50 శాతానికి పెంచారు. రీజినల్ జాయింట్ డైరెక్టర్ పోస్టులు రెండు ఉండగా, ప్రస్తుతానికి వీటిని జాయింట్ డైరెక్టర్ పోస్టులుగా మార్చారు. కళాశాల విద్యలో అడినిస్ట్రేటివ్ ఆఫీసర్ల భర్తీకి హైదరాబాద్ వారే అర్హులు కాగా, నిర్దిష్ట సర్వీసు పూర్తిచేసుకొన్న ఎవరైనా ఈ పోస్టుకు అర్హులుగా పరిగణిస్తూ మార్పులు చేశారు.

### టీజీసీటీఏ హర్షం

సర్వీస్ రూల్స్ మార్పు నిర్ణయం పట్ల తెలంగాణ గవర్నమెంట్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ( టీజీసీటీఏ) అధ్యక్షుడు సం రమేశ్, చైర్మన్ డాక్టర్ కే విజయ్‌కుమార్, జ రల్ సెక్రటరీ డాక్టర్ ఈ బ్రిజేశ్ హర్షం వ్యక్త చేశారు. కొత్త సర్వీసు రూల్స్‌ను జారీచేసి సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితాఇ

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

# నవీన్ మిత్తల్ బాధ్యతల స్వీకరణ

ఈనాడు, హైదరాబాద్: భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)గా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా నవీన్ మిత్తల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ నాంపల్లిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా, బీఆర్కే భవన్‌లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నారు. రెవెన్యూ సంఘాల ప్రతినిధులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతంకుమార్, రాములు, రమేష్, ఈశ్వర్, గోల్కొండ సతీష్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాధవరం నరేందర్‌రావు తదితరులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. నవీన్ మిత్తల్... రెండు రోజుల్లో రెవెన్యూ అంశాలపై చర్చిస్తానని భరోసా ఇచ్చినట్లు ట్రెసా ప్రతినిధులు పేర్కొన్నారు.

## పరీక్షలయ్యేవరకు మిత్తల్‌ను కొనసాగించాలి: టిప్స్

ఇంటర్ పరీక్షలు పూర్తయ్యేవరకు ఇంటర్‌బోర్డు కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతల్లో నవీన్‌మిత్తల్‌ను కొనసాగించాలని తెలంగాణ ఇంటర్ విద్య పరిరక్షణ సమితి(టిప్స్) కోరింది. సమితి ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో అధ్యాపకులు ఈ మేరకు ప్లకార్డులు ప్రదర్శించారు.

Principal
Govt. Degree College
THORRUR. Dt. Mahabubabad

ABN
ఆంధ్రజ్యోతి

# విద్యార్థుల భవిష్యత్‌కు తల్లిదండ్రులే కీలకం

తొర్రూరు, జనవరి 28 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కీలకం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.రెడ్డి అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో తల్లిదండ్రులకు విద్యార్థులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. డిగ్రీ ఉత్తీర్ణత తర్వాత అన్ని ఉద్యోగాలకు అర్హత ఉంటుందని, డిగ్రీతో సివిల్ సర్వీసెస్ పరీక్షలు, ఇతర పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను సక్రమమైన మార్గంలో నడిపించేందుకు కృషి చే యాలని, వారి ప్రవర్తన గమనిస్తూ సెల్‌ఫోన్‌ల వినియోగంపై నియంత్రణ ఉంచాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. కళాశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన తదితర అంశాలపై ప్రిన్సిపల్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని విద్యాబోధనపై తల్లిదండ్రులు కొంతమేర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణ, రాధిక, రజిత, సునిత, రోహిణి, రాజేందర్ రెడ్డి, చందు, తదితరులు పాల్గొన్నారు.

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

# రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు తొర్రూరు విద్యార్థిని



రఫియా

తొర్రూరు, డిసెంబర్ 28: హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జనవరి 4, 5 తేదీల్లో నిర్వహించే ఉపన్యాస పోటీలకు తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ ఎస్‌కే.రఫియా ఎంపికైందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్‌రెడ్డి తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 26న నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ఉపన్యాస విభాగంలో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఆమె తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ఫస్టియర్ చదువుతోంది. భారతదేశం జీ20 అధ్యక్ష స్థానాన్ని పొందిన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలో ప్రత్యేక పోటీలను నిర్వహిస్తున్నారు. ఉపన్యాస పోటీలకు తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని రఫియా ఎంపికైనట్లు తెలిపారు. రఫియాను కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి రోహిణి, అధ్యాపక బృందం అభినందించారు.

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు తల్లిదండ్రులే కీలకం

తొర్రూరు, జనవరి 28 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు అధ్యాపకులతో పాటు విద్యార్థుల తల్లి దండ్రుల పాత్ర కీలకమని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి సూచిం చారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామ న్నారు. డిగ్రీ ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన తర్వాత అన్ని జాబులకు అర్హత లభిస్తుందని చెప్పారు. డిగ్రీతో సివిల్ సర్వీస్ పరీక్షలు రాసి కలె క్టర్ జాబ్ పొందే అవకాశం ఉందన్నారు. విద్యా ర్థులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, నాక్ ఐ క్యూ ఏసీ కో-ఆర్డినేటర్ ఉడెపు వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ కళా శాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని చెప్పారు. కళాశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమా వేశంలో కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ డీ సునీత, డాక్టర్ పీ రోహిణి, ఉప్పు వెంకన్న, డాక్టర్ అంజు అరా, జీ విజయ్, ఎస్ రాధిక, కే రజిత, టీ శారద, కృష్ణవేణి, వీ సోమేశ్వర్, నగేశ్‌బాబు, జీ రాజేందర్‌రెడ్డి, సత్యనారాయణ, స్వర్ణ, డాక్టర్ ఈ చంద్రమౌళి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabuba

# ప్రిన్సిపల్ నియామకం



ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

**తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే:** తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపల్‌గా బానోతు రెడ్డిని నియమిస్తూ ఉన్నత విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కళాశాల ఇన్‌చార్జిగా ప్రిన్సిపల్‌గా పనిచేసిన సంతోష్‌కుమార్ ప్రిన్సిపల్ పదోన్నతిపై పరకాల డిగ్రీ కళాశాలకు వెళ్లారు. ఆయన స్థానంలో సీనియర్ రసాయనశాస్త్రం అధ్యాపకుడు బానోతు రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆయనను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

# ఓపెన్ డిగ్రీ రెండు, నాలుగవ సెమిస్టర్ల పరీక్ష ఫీజు చివరి తేదీ జూలై 20

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బానోత్ రెడ్డి.
## అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ ఎల్ది రమేష్



మహబూబాబాద్ ప్రతినిధి (తొర్రూరు ) 13 జులై (ప్రజాదర్బార్): తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తు న్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రి క విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రంలో డిగ్రీ రెండవ సంవత్సరం నాలుగవ సంవత్సరానికి సంబంధిం చి జులై 20 వరకు పరీక్ష ఫీజులు చెల్లించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భానోత్ రెడ్డి, అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ ఎల్జి రమేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం 2021 22 విద్యా సంవత్సరంలో చేరిన వారు ఏ కారణాల వల్లనైనా మొదటి సెమిస్టర్ పరీక్ష రాయని వారు కూడా రెండవ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించి పరీక్ష రాయవచ్చుని అన్నారు. అదేవిధంగా మూడవ సెమిస్టర్ పరీక్ష రాయని వారు కూడా నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలు రాయవచ్చు అని అన్నారు. www. braouonline.in వెబ్ సైట్ లో రెండు, నాల్గవ సెమిస్టర్ల రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత మీ సే వలో పరీక్ష ఫీజు చెల్లించాలని అన్నారు. సైన్స్ చదివే విద్యార్థిని విద్యార్థులు ప్రాక్టికల్స్ మరియు థియరీ కలిపి రి జిస్ట్రేషన్ చేసి ఫీజు చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళా శాలలోని లర్నింగ్ సెంటర్ లో సంప్రదించాలన్నారు.

Principal
Govt. Degree College
THORRUR, Dt. Mahabubabad

# తొర్రూరు డిగ్రీ కళాశాలలో శ్రమదానం



ప్రజాపక్షం/తొర్రూరు : మహబూబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణంలో శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకట రమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఆవరణంలో చెత్త చెదారాన్ని తొలగించి మొక్కలను నాటినట్లు ఆయన తెలపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి రోహిణి, అధ్యాపకులు బీరెడ్డి, వెంకన్న, విజయ్, రాధిక, కృష్ణవేణి, స్వర్ణ, నగేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Principal
Govt. Degree College
THORRUR. Dt. Mahabubabad.